క్లుప్తంగా

ఉద్యోగ విరమణ పొందిన హెచ్‌ఎం రామిరెడ్డికి సన్మానం



రామిరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చిలుకూరు : మండలంలోని ఆచార్యులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కల్లు రామిరెడ్డి ఉద్యోగ విరమణ పొందారు. శుక్రవారం పాఠశాలలో ఆయనను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వీరారెడ్డి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నడిగూడెం : కోల్ ఇండియా డైరెక్టర్, రామాపురం గ్రామానికి చెందిన బూతుకూరి వీరారెడ్డి తల్లి సారమ్మ (75) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు.. రామాపురంలో వీరారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. సారమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, నడిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కొల్లు రామారావు, దేవబత్తిని సురేష్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రమేష్ ప్రసాద్, చలపతి, కొండల్‌రావు తదితరులు ఉన్నారు.

రఘు కుటుంబానికి అండగా ఉంటాం

కోదాడరూరల్ : కోదాడకు చెందిన సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ఆయన కుటుంబాన్ని ఎంజేఎఫ్ జాతీయ అధ్యక్షుడు మాతంగి దాసు పరామర్శించారు. రఘు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు కోట రాంబాబు, బంకా వెంకటరత్నం, పిడమర్తి గాంధీ, బొంగాల మట్టయ్య, తోటపల్లి నాగరాజు, రవీందర్, చెరుకుపల్లి శ్రీకాంత్, సత్యరాజ్ ఉన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి మాధవ్‌కుమార్ అన్నారు. నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో టీబీ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు, ఎక్స్‌రే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మునగాల : విద్యార్థులు, యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మునగాల ఏఎస్‌ఐ కల్లు శ్రీనివాసరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగంతో అనార్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పోలీస్ కళాబృందం ఆటపాటలతో అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ పోలీసు సిబ్బంది శివ, కోటేశ్వరరావు, మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి, కళాబృందం ఇన్‌చార్జి ఎల్ల య్య, సభ్యులు గోపయ్య, గురులింగం, కృష్ణాచారి, నాగార్జున పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

మఠంపల్లి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీస్ కళాజాతా బృందం అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ వీరబాబు మాట్లాడారు. పోలీస్ కళాజాత బృందం ఇన్‌చార్జ్ యల్ల య్య, సభ్యులు గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

గరిడేపల్లి : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంపాస్ బాక్స్, నోట్ బుక్స్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సువర్ణ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, లక్ష్మారెడ్డి, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త మండలం ఏర్పాటు చేయాలి

గరిడేపల్లి : కీతవారిగూడెం గ్రామ పంచాయతీని మండల కేంద్రంగా చేసి కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ చాంద్‌మియా కోరారు. శుక్రవారం కీతవారిగూడెంలో జరిగిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 6న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, తుమ్మల సైదులు, పొలంపల్లి ఆనంద్‌బాబు, అంజయ్య, నాగ సైదులు, బాదె నర్సయ్య, సైదులు, శ్రీను, నాగయ్య, భిక్షం పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



చిలుకూరు : బేతవోలులో సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు (ఎగ్జిబిట్లు) ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్, సైన్స్ ఉపాధ్యాయులు బీఎస్.గౌడ్, షేక్ షరీఫ్, వి.రవీందర్‌రెడ్డి, పి.వెంకటేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బేతవోలు జెడ్పీహెచ్‌ఎస్‌లో..

చిలుకూరు : మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి ఎంఈఓ గురవయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సైన్స్ టీచర్లు చందా శ్రీనివాస్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని చైతన్య టెక్నో స్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

నేరేడుచర్ల : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలోని ప్రగతి విద్యా సంస్థలు, శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో శుక్రవారం విద్యార్థులు నిర్వహించిన సైన్స్, గణిత ప్రయోగాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రగతి పాఠశాలలో బాబాలు చేసే మోసాలపై (మూఢనమ్మకాలపై) విద్యార్థి ప్రదర్శన ఆకట్టుకుంది. ఆయా పాఠశాలల్లో సైన్స్ ఫెయిర్‌లను నేరేడుచర్ల, పాలకీడు మండలాల ఏంఈఓలు సత్యనారాయణరెడ్డి, ఇంజమూరి కాట య్య ప్రారంభించగా శ్రీచైతన్య పాఠశాలలో పాలకీడు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య, శ్రీచైతన్య విద్యా సంస్థల డీజీఎం సుధాకర్ ప్రారంభించారు. ప్రగతి విద్యాలయం చైర్మన్ కొప్పుల రంగారెడ్డి, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ, శ్రీవిద్య, కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు, ఆర్‌ఐ సుజిత, విజయకృష్ణ, శిరీష, శైలజ తదితరులు ఉన్నారు.



మునగాల : సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



నేరేడుచర్లలో సైన్స్ ప్రయోగాలను పరిశీలిస్తున్న ఎంఈఓలు సత్యనారాయణరెడ్డి, కోటయ్య

పరిశోధనలపై నైపుణ్యం సాధించాలి

మునగాల : విద్యార్థులు విద్యతో పాటు పరిశోధనలపై నైపుణ్యం సాధించాలని మాంటిస్సోరి పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. సైన్స్ డే సందర్భంగా శుక్రవారం మండలంలోని ఆకుపాముల శివారులో గల పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ లీమారోస్, వైస్ ప్రిన్సిపాల్ జినేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్, ఎస్‌వీ.టెక్నో స్కూల్‌లో శుక్రవారం సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన పలు సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఆయా పాఠశాలల కరస్పాండెట్లు బుస్సా మహేష్, కాసాని ఉపేందర్, ప్రిన్స్‌పాళ్లు సులోచన, వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

కోదాడ: వేసవి కాలం ప్రారంభమవుతున్నందున గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ కోరారు. కోదాడ డివిజన్‌లో మంచినీటి సరఫరాపై శుక్రవారం కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు మంచినీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మంచినీటి పైపుల లీకేజీలు లేకుండా చూడాలని, వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. కోదాడ డివిజన్‌లో ఉపాధి పనులు చేసే కూలీల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ప్రతి గ్రామంలో కనీసం వంద మంది కూలీలు ఉపాధి పనులు చేసేలా చూడాలని అధికారులను అదేశించారు. నర్సరీల్లో చలువ పందిళ్ల వేసి మొక్కలు ఆరోగ్యంగా పెరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగాలని, అర్హులకు మాత్రమే పథకం అందేలా చూడాలని పేర్కొన్నారు. పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో ఉపాధి పనుల ద్వారా మరుగదొడ్ల నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, కోదాడ ఆర్డీఓ సూర్యానారాయణ, మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాస్, అరుణాకర్ రెడ్డి, డీపీఓ నారాయణరెడ్డి, డీఎల్‌పీఓ యాదయ్య, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ వాజీద్ అలీ, వివిధ మండలాల ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ గిత్తలకు ప్రథమ బహుమతి



ప్రథమ బహుమతి గెలుచుకున్న గిత్తలతో యజమాని సురేందర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏపీలోని నంద్యాల జిల్లా మహానందిలో జరిగిన ఎద్దుల పందేల్లో హుజూర్‌నగర్‌కు చెందిన సుంకి సురేందర్‌రెడ్డి గిత్తలు మొదటి బహుమతిని కైవసం చేసుకున్నాయి. శుక్రవారం స్థానికంగా సుంకి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ గిత్తలకు రూ.1.25 లక్షల నగదు, ఒక ఆవును బహుమతిగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

అలరించిన 'సత్యహరిశ్చంద్రీయం'



మేళ్లచెరువులో సత్యహరిశ్చంద్రీయం నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

మేళ్లచెరువు: మేళ్లచెరువులో జరుగుతున్న ఇష్టకామేశ్వరీ సమేత శ్రీశంభులింగేశ్వరస్వామి (మహాశివరాత్రి) జాతరలో భాగంగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు శంభులింగేశ్వర నాట్య కళామండలి ఆధ్వర్యంలో ప్రదర్శించిన సత్యహరిశ్చంద్రీయం పౌరాణిక పద్యనాటకం ప్రేక్షకులను అలరించింది. ఈనాటకాన్ని కళా నాట్యమండలి నిర్వాహకులు పోషం వెంకట్‌రెడ్డి, పోషం వీరారెడ్డి ప్రారంభించారు. ప్రముఖ హార్మోనిస్టు పి.వినాయ రాజు దర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సీనియర్ రంగస్థల కళాకారులు పద్యాలు, గద్యాలు, హాస్యపు సన్నివేశాలతో ఆకట్టుకున్నారు. అంతకుముందు నియోజకవర్గ కళాకారుల సంఘం అధ్యక్షుడు బోనగిరి ప్ర కాష్‌బాబు, కొత్యా భద్రయ్యాచారి, షేక్ ముస్తఫా ప్రదర్శించిన శ్రీకృష్ణ రాయభారం నాటకం కూడా అలరించింది. ఈ నాటకంలో సీనియర్ కళాకారులు షేక్‌సైదులు, రామిశెట్టి రాంబాబు, ఉప్పు కృష్ణారా వు, నారాయణరెడ్డి, ధర్మయ్యగౌడ్ వీరబాబు, మోహన్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, రవి, పాండురంగాచారి, కొమురయ్య, వీరమణి, అశ్విని, ఆర్కెస్ట్రా రమేష్, ప్రసాద్, మేకప్ బడే సాబ్, మామిడి కొండలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

మోతె : పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని గ్రీన్ క్లబ్ ట్రస్టు జిల్లా అధ్యక్షుడు ముప్పవరపు నరేందర్ అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మోతె మండలం రావిపహాడ్, నామవరం గ్రామాల్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్టు ఆధ్వర్యంలో రావిపహాడ్ పాఠశాల విద్యార్థులకు క్లాత్‌తో తయారు చేసిన చేతి సంచులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ రామచంద్రయ్య, సంపత్, బండి పాపిరెడ్డి, అమృతారెడ్డి, ఎన్.పరమేష్, బీఎల్ఎన్ చారీ, మోతీలాల్, శీనయ్య, విజయలక్ష్మి, శ్రీధర్‌రెడ్డి, రాంబాబు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో అడిషనల్ కలెక్టర్ పూజలు



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భువనగిరి అదనపు కలెక్టర్ వీరారెడ్డి దంపతులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రం, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

కొనసాగిన అన్నదానం..

మహాశివరాత్రి సందర్భంగా మేళ్లచెరువులోని శివాలయానికి వచ్చిన భక్తులకు అన్నధాన కార్యక్రమం శుక్రవారం మూడవ రోజు కొనసాగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

ఆలయానికి రూ.21.39 లక్షల ఆదాయం

శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం (మహాశివరాత్రి) సందర్భంగా రెండు రోజుల ఆదాయం తైబజారు ద్వారా రూ.10,85,510, మొదటిరోజు దర్శనం టికెట్ల ద్వారా రూ.8,04,480, రెండవ రోజు రూ.2,49,321 వచ్చాయి. మొత్తం ఆదాయం 21 లక్షల, 39 వేల 311 రూపాయలు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆదాయాన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేళ్లచెరువు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



హుజూర్‌నగర్: భోగ్ భండారో నిర్వహిస్తున్న గిరిజన నాయకులు

హుజూర్‌నగర్ : గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు గిరిజన సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్‌లో భోగ్ భండారో కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ హాల్‌లో సేవాలాల్‌కు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ తీశారు. అనంతరం సభ నిర్వహించారు. హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బూక్యా కృష్ణ నాయక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ వి.శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ చరమందరాజు, కమిటీ కన్వీనర్ బానోతు తులసి రామ్, నాయకులు భూక్య మంజు, గోపాల్, మోతీలాల్, నవీన్, సైదులు, భీముడు, కొండా, వీటీ, రాజా, సైదులు, రవి, బాల, భరత్, నీమ, శౌరి, హుస్సేన్, లక్ష్మీబాయి, మల్లికార్జున్ రావు, సంపత్ రెడ్డి, సక్రు, పాండు, రవి, అంబేద్కర్, చరణ్, నాగరాజు, భాస్కర్, నాగేశ్వరావు, శ్రీను, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

నేరేడుచర్ల : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ జయంతి వేడుకలను శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పుల్గంబండతండా రోడ్డులో బంజారా నాయకుడు రమావత్ పాండునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల నుంచి తరలివచ్చిన గిరిజనులు నేరేడుచర్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు రమావత్ కిరణ్‌నాయక్, సైదానాయక్, శ్రీనునాయక్, కోటినాయక్, రవీందర్‌నాయక్, నరేందర్‌నాయక్, మంగ్యానాయక్, అంజి, శ్రీధర్, భాస్కర్, నాగార్జున, లక్ష్మా, బీమ్లా, అశోక్‌నాయక్, సైదా, బంజారా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గుర్రంబోడుతండాలో భోగ్ భండారో..

మఠంపల్లి : సేవాలాల్ 286వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని గుర్రంబోడుతండాలో గల సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో బోగ్ భండారో కార్యక్రమాన్ని గిరిజనులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గుర్రంబోడుతండా, కృష్ణాతండాల గిరిజనులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు చెన్నానాయక్, బోడ్కానాయక్, మన్యానాయక్, నాగునాయక్, యాంకూ టనాయక్, దశరథనాయక్, బిచ్యానాయక్, హతీరాం, బాన్యా, దేశ్యానాయక్ పాల్గొన్నారు.

కుల వృత్తులను కాపాడుకోవాలి



కోదాడలో మహిళా టైలర్లను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

కోదాడ : కులవృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. శుక్రవారం టైలర్స్ డేను పురస్కరించుకొని పట్టణంలో కోదాడ వాసవీ క్లబ్, బీజేపీ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో వేర్వేరుగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఎస్ఎస్ రావు ఆధ్వర్యంలో సీనియర్ టైలర్ దీకొండ నరహరిని సన్మానించారు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద టైలరింగ్‌తో స్వయం ఉపాధి పొందుతున్న మహిళలకు బీజేపీ నాయకులు లంచ్ బాక్స్‌లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.కె. బషీర్, సీఐటీయూ నాయకులు కోటగిరి వెంకటనారాయణ పాల్గొని మాట్లాడారు. టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో ముత్యాలు, షేక్.నయీం, డాక్టర్ బ్రహ్మం, షేక్ జానీ, బీజేపీ నాయకులు జిల్లా జనార్దన్‌రావు, మల్లెబోయిన వెంకటేష్, బాగ్యరాజు, శ్రీహరి, వాసవీ క్లబ్ నాయకులు పత్తినరేందర్, వెంపటి ప్రసాద్, చల్లా విజయశేఖర్, ఇమ్మడి సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే

హుజూర్‌నగర్ : పట్టణంలో శుక్రవారం టైలర్స్ డేను టైలర్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. టైలర్స్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టైలర్లు శ్రీనివాస్, బాజీవుల్లా, రామారావు, శ్రీరాములు, సత్యనారాయణ, డేవిడ్, పి.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కాటయ్య, జానీ, రామకృష్ణ, నర్సింహారావు, రాము, అంజి, కృష్ణ, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : మండల కేంద్రంలో టైలర్స్ డేను శుక్రవారం టైలర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ కనుగొన్న విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా సీనియర్ టైలర్స్‌ను అసోసియేషన్ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుల పరుశరాములు, కోశాధికారి షేక్ జానిమియా, సభ్యులు జానీ, గడ్డం శ్రీనివాస్, నాగుల గోపయ్య, రుద్ర రామారావు, పి.సత్యం, షేక్ సైదా, కొండా ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలో టైలర్స్ డే ను శుక్రవారం నేరేడుచర్ల పట్టణ, మండల టైలర్స్, వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఎస్‌కె చాంద్‌పాషా, బత్తిని శ్రీనివాస్‌లతో పాటు సీనియర్ టైలర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసాచారి, పిల్లలమర్రి పుల్లారావు, ఎస్‌కె లతీఫ్, రాజేష్ జోసెఫ్, ఆనంద్, ఎస్‌కె బషీర్, ఎస్‌కె సైదులు, రాపెలు శంకర్, మైబెల్లి, ప్రసాద్, అంజయ్య, సైదులు, లక్ష్మయ్య, కీర్తి, వెంకటేశ్వర్లు, బాలసైదా, శ్రీను, శ్రీనివాస్‌చారి, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : విలియమ్స్ హోవే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మునగాలలో సీనియర్ టైలర్లను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

నేరేడుచర్లలో అన్నదానం



నేరేడుచర్లలో అన్నదానం చేస్తున్న వాసవీ కన్యకాపరమేశ్వరి సేవా సమితి సభ్యులు

నేరేడుచర్ల : అమావాస్య రోజున పితృదేవతలను సంతృప్తి పరిచేందుకు అన్నదానం చేస్తే పుణ్యమని పలువురు వాసవీ కన్యకాపరమేశ్వరీ సేవా సమితి సభ్యులు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో వాసవీ కన్యకాపరమేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రాచకొండ శ్రీనివాస్‌రావు, పాలిశెట్టి వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాస్‌రావు, గెల్లి లక్ష్మీనర్సింహారావు, ఈగా శ్రీనివాస్‌రావు, జగిని సురేష్, ఉప్పల కృపాకర్, గజ్జల కోటేశ్వర్‌రావు, నటరాజ్, శ్రీనివాస్, సత్యనారాయణ, మోహన్, మధు, హరికృష్ణ, వెంకటేశ్వర్లు, రాము, లక్ష్మీప్రసన్న, అనంతలక్ష్మి తదితరులు ఉన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్ : అమావాస్యను పురస్కరించుకొని పట్టణంలో శుక్రవారం వాసవి క్లబ్, వాసవి వనితా క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్, వనితా క్లబ్ నాయకులు పాపారావు, కొండలు, ఝాన్సీరాణి, ప్రవల్లిక, వెంకటేశ్వర్లు, నాగేశ్వర రావు, మురళీ, మహేష్, సతీష్, గోపి, రామ్‌నరేష్, వెంకటలక్ష్మి, నిత్యశ్రీ, ఈశ్వరమ్మ, పద్మ, వరలక్ష్మి, స్రవంతి, గీత, పావని, మణి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో..

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం వాసవీ సీనియర్ సిటిజన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు చింత వెంకన్న మాతృమూర్తి అనంతలక్ష్మి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి రూ.5వేల విలువ గల షాడోగ్రీన్ కార్పెట్ అందజేశారు. గుడుగుంట్ల గురవమ్మ దాతృత్వంతో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింత వెంకన్న, కార్యదర్శి గుండా అశోక్, ఐపీసీ గుడుగుంట్ల విద్యాసాగర్, క్యాబినెట్ సెక్రటరీ బికుమళ్ల కృష్ణ, గుమ్మడివెల్లి శ్యాంసుందర్, గుమ్మడివెల్లి శ్రీకాంత్, కందిబండ సూరయ్య, అక్కినేపల్లి సత్యనారాయణ, ఆరె.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో శుక్రవారం శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు, అభిషేకాలు, హోమం చేపట్టారు. ఆ తర్వాత శ్రీస్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోలు మహోత్సవం జరిపి కల్యాణతంతు పూర్తి చేశారు. శ్రీస్వామి అమ్మవార్లను ఆలయ తిరుమాడ వీధుల్లో గరుడ వాహనంపై ఊరేగించి నీరాజన మంత్ర పుష్పాలతో మహానివేదన చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, భక్తులు పాల్గొన్నారు.

ఇరుకు వంతెనను వదిలేసి.. రోడ్డు విస్తరణ చేపట్టి



బేతవోలు రోడ్డులో ముక్త్యాల కాలువపై ఇరుకు వంతెన

చిలుకూరు : మండలంలోని బేతవోలు దారిని డబుల్ రోడ్డుగా మారుస్తున్న అధికారులు రహదారి మధ్యలో ముక్త్యాల కాలువపై గల ఇరుకు వంతెనను మాత్రం పట్టించుకోవడం లేదు. బేతవోలు దారిలో ఎనిమిది కిలోమీటర్ల మేర రూ.16 కోట్ల వ్యయంతో డబుల్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ముమ్మరంగా సాగుతున్న పనులు మరో నెల రోజుల్లో పూర్తికానున్నాయి. రోడ్డుతో పాటు పాత వంతెనను కూల్చి విశాలంగా కొత్త వంతెన నిర్మించాల్సి ఉంది. కానీ వంతెన ముక్త్యాల కాలువపై ఉంది కాబట్టి ఇరిగేషన్ శాఖ వారు చేపట్టాలని.. రోడ్డు నిర్మిస్తున్నది ఆర్‌అండ్‌బీ అధికారులు కాబట్టి వారే నూతన బ్రిడ్జి నిర్మించాలని ఇలా రెండు శాఖల వారు ఒకరిపై ఒకరు చెప్పుకుంటుండడంతో కొత్త వంతెన నిర్మాణాన్ని చేపట్టే నాథుడు కరువయ్యారు. ఈ విషయంపై రెండు శాఖల అధికారులను వివరణ కోరగా వంతెన నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ అధికారులు ఎస్టిమేట్ వేసినట్లు తెలిపారు. ఇరుకు వంతెనతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులతో పాటు నూతన వంతెన నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

సంక్షిప్త సమాచారం

జీతాలు పెంచకపోతే సమ్మె నోటీస్ ఇస్తాం

హుజూర్‌నగర్ : రైస్ మిల్లర్ల జీతాల పెంపు విషయంలో యాజమాన్యాలు తాత్సారం చేస్తే సమ్మె నోటీస్ ఇవ్వక తప్పదని వివిధ కార్మిక సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగ్‌లో నిర్వహించిన రైస్ మిల్ డ్రైవర్లు, వర్కర్లు, యూనియన్ నాయకుల గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. రైస్ మిల్లర్లు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ నరేందర్ కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్ పీఏసీఎస్‌లో దీర్ఘకాలిక రుణం కింద రూ.5 లక్షల చెక్కును ఎం.ప్రసాద్‌కు అందజేసి మాట్లాడారు. రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి పాల్గొన్నారు.

నేడు మాదిగ అమరవీరుల దినోత్సవం

నడిగూడెం : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట శనివారం ఉదయం 10 గంటలకు మాదిగ అమరవీరుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం చేసి అమరులైన వారికి నివాళులర్పించనున్నట్లు తెలిపారు. మండలానికి చెందిన ఎమార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాలకోటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

నడిగూడెం : మండలంలోని వల్లాపురం రెవెన్యూ పరిధిలో గల శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయం వద్ద జాతర వైభవంగా కొనసాగుతోంది. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వాహనాలకు పూజలు చేయించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని వల్లాపురంలో ఊరేగించారు. ఆలయంలో కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగొండ, ఖమ్మం, మహబూబాబాద్, మరిపెడ బంగ్లా ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మోతె : మండల పరిధిలోని రావిపహాడ్, మామిళ్లగూడెం గ్రామాల సబ్‌స్టేషన్‌లలో మరమ్మతులు చేపడుతున్న కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శాంత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రావిపహాడ్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మామిళ్లగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

కార్మికుడి మృతి బాధాకరం

హుజూర్‌నగర్‌రూరల్ : రైస్ మిల్లు కార్మికుడు మృతి చెందడం బాధాకరమని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన రైస్ మిల్లు కార్మికుడు యల్లావుల సైదులు (50) మృతి చెందాడు. సైదులు మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించి మాట్లాడారు. రైస్ మిల్లు కార్మికులు గుండెబోయిన వెంకన్న, రామయ్య, నాగరాజు, వంశీ, కార్మికులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు వితరణ

మఠంపల్లి : గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా మండలంలోని పాతదొనబండతండాలో గల అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు స్థానికుడు భూక్యా బాబునాయక్ పలకలు, చాట్లు, బలపాల ప్యాకెట్లు, పెన్సిళ్లు బహూకరించారు. నాయకులు రమేష్‌నాయక్, నా గచైతన్య, చీనా, ఉపేందర్, నాగరాజునాయక్, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, ఆయా సుజాత పాల్గొన్నారు.